ప్రజాశక్తి

బుధవారం 3 జనవరి 2024   8 పేజీలు

ప్రకాశం   బాపట్ల





దున్నపోతుకు అంగన్‌వాడీల వినతి



సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీల సాధనకు 22 రోజులుగా అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే.. దున్నపోతుపై వర్షం పడ్డ చందంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అంగన్‌వాడీలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. మంగళవారం బాపట్లలో దున్నపోతుకు అర్జీ అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ బాపట్ల అధ్యక్షులు శైలశ్రీ పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల

వై.పాలెం అభ్యర్థిగా చంద్రశేఖర్

- సిఎంను కలిసిన జిల్లా నేతలు
- 'శిద్దా' వ్యవహారమే సందిగ్ధం
- విజయసాయిరెడ్డితో పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె భేటీ



సిఎం జగన్‌ను కలిసిన శిద్దా రాఘవరావు, సుధీర్



తాటిపర్తి చంద్రశేఖర్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

అభ్యర్థుల ఎంపికపై వైసిపి కసరత్తు మళ్లీ ప్రారంభించింది. మంగళవారం నాడు జిల్లానేతలు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, తాటిపర్తి చంద్రశేఖర్ సిఎం జగన్‌తో భేటీ అయ్యారు. పోటీలపైనే మాట్లాడారు. అంతకు ముందు పార్టీ ఆర్టినేటర్ విజయసాయిరెడ్డితో సమావేశమయ్యారు. ముందుగా ఆయనతో అభ్యర్థిత్వంపైనే చర్చ సాగింది. అధిష్టానం ఆలోచనలను వారి ముందుంచారు. ఇంకేమైనా చెప్పుకోవాలంటే సిఎం వద్దేనని సూచించారు. అనంతరం వీరిద్దరినీ సిఎం వద్దకు పంపారు. తొలుత తాడిపర్తి చంద్రశేఖర్ సిఎం జగన్‌ను కలిశారు. వైపాలెంలో పోటీకి ఆయనకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. ఆయన ఉత్సాహంగా తిరిగి బయటకు వచ్చారు. టిక్కెట్ ఖరారైందని ఆయన అనుచరులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు సిఎం వద్దకు వెళ్లారు. ఆయనతోనూ కొద్దిసేపు చర్చించారు. పార్టీ నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పారని సమాచారం. ఇంతకుముందు ▶ 2లో

కనిగిరి అభివృద్ధికి

'ఉగ్ర' ఐదు గ్యారెంటీలు

- అధికారంలోకి రాగానే అమలుకు పక్కా ప్రణాళికలు
- 5న చంద్రబాబు బహిరంగసభలో గ్యారెంటీల హామీకి శ్రీకారం
- లక్ష మందితో కనిగిరిలో తెలుగుదేశం పార్టీ బహిరంగసభకు సన్నాహాలు



చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉగ్ర, దామచర్ల, ఏలూరి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఏళ్ల తరబడి అనేక సమస్యలు సవాళ్లతో వెనుకబడి ఉన్న కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అక్కడున్న వనరులు, ఆర్థిక పరిస్థితులు, అవసరాలపై లోతైన అధ్యయనం చేసి ఐదు పథకాలను తెరపైకి తెచ్చారు. వాటిని వచ్చే ఎన్నికల్లో ఐదు గ్యారంటీలుగా నియోజకవర్గంలోని ప్రజానీకంలోకి తీసుకుపోతున్నారు. కనిగిరి శాశ్వత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామనే ధృడ సంకల్పంతో ముందుకు పోతున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి రాగానే వీటిని అమలు చేయించేందుకు పక్కాప్రణాళికతో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. కనిగిరి నియోజకవర్గంలో అన్ని రకాల సమస్యలకు చెక్‌పెట్టేందుకు నడుం బిగించారు. అందుకోసం ఐదు అంశాలను ప్రధాన ఎజెండాగా తీసుకున్నారు. వాటిని ఆరు గ్యారంటీలుగా ప్రజల ముందుకు తీసుకుపోతున్నారు. వీటి అమలుకు పక్కా ప్రణాళికలూ రూపొందించారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటు స్థాయిలో నిర్వహిస్తున్న బహిరంగసభ ఈ నెల 5న కనిగిరిలో జరగనుంది. దీనికి నియోజకవర్గం నుంచి 50 వేల మందిని, ఇతర నియోజకవర్గాల నుంచి మరో 50 వేల మందిని సమీకరిస్తున్నారు. ఇందుకోసం నేతలు ముమ్మర ఏర్పాట్లలో ఉన్నారు. అందులో పాల్గొనే పార్టీ అధినేత చంద్రబాబు నుంచి ▶ 2లో



చెత్తను తరలించకుండా బైటాయించిన మున్సిపల్ కార్మికులు

మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టు

- ప్రజాసంఘాల నేతలను సైతం పోలీస్‌స్టేషన్‌కు..
- చెత్తను తొలగించకుండా అడ్డుకొని కార్మికులు నిరసన

ప్రజాశక్తి-చీమకుర్తి

పోటీ కార్మికులతో చెత్త తరలింపును అడ్డుకున్న మున్సిపల్ కార్మికులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో నాలుగు మండలాల ఎస్ఐలు, ఒక సిఐ మొత్తం 70 మంది పోలీసులు, మున్సిపల్ అధికారులు ఒక్కసారిగా మోహరించారు. చెత్త తరలించకుండా అడ్డుకుంటున్న కార్మికులను లాగి పోలీసుల జీపు ఎక్కించారు. కార్మికుల అక్రమ అరెస్టును అడ్డుకున్న ప్రజాసంఘాల నాయకులను సైతం అరెస్టు చేసి.. పోలీసుస్టేషన్‌కు తరలించారు.

ముందుగా కార్మికులు సమ్మెలో ▶ 2లో

వై.పాలెం అభ్యర్థిగా చంద్రశేఖర్

(మొదటిపేజీ తరువాయి)

భేటీల్లో ఆయనకు ఒంగోలు నుంచి పోటీచేయాలని సూచించారు. ఆయన అంగీకరించకపోవడంతో గట్టిగా ఒప్పించేందుకు ప్రయత్నాలు చేశారు. దీనిపై శిద్దా ఏ నిర్ణయమూ తీసుకోలేదు. ఇప్పుడు సిఎం జగన్‌తో భేటీలోనూ ఒంగోలు నుంచే పోటీ చేయాలని చెప్పినట్లు సమాచారం. సిఎం వద్ద కూడా శిద్దా తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పినట్లు తెలుస్తోంది. సిఎంతో భేటీ అనంతరం శిద్దాతో మాట్లాడగా ఆయన ఎక్కడ పోటీ చేస్తారనే దానిపై బయటకు చెప్పలేదు. ఆయన కొంత సందిగ్ధంలోనే కనిపించారు. ఈ చర్చలు, భేటీలు ముగిశాక తుది నిర్ణయం సిఎం జగన్ తీసుకోవడమే తరువాయి అంటున్నారు. జాబితా విడుదల చేయడం తప్ప మళ్లీ చర్చలు ఏమీ ఉండబోవంటున్నారు. సిఎం జగన్ ఏ నిర్ణయం తీసుకుంటారనేదీ చూడాలి. శిద్దా వ్యవహారంలోనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఇక పార్టీ అధ్యక్షుడు జంకె కూడా మార్కాపురం టిక్కెట్టు విషయంలో అసంతృప్తిగా ఉన్నారు. దీంతో ఆయన్ను పిలిచి పార్టీ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి మాట్లాడారు. మార్కాపురం సీటు తనకు కేటాయించాలని కోరారు. టిక్కెట్టు ఇస్తే పోటీ చేసి గతంలో మాదిరిగానే గెలుస్తామన్నారు. మరోసారి సిఎం జగన్ దృష్టికి తీసుకుపోతామని జంకెకు విజయసాయిరెడ్డి చెప్పారు.

మున్సిపల్ కార్మికుల అక్రమ అరెస్టు

(మొదటిపేజీ తరువాయి)

ఉండగా మున్సిపల్ కమిషనర్ ఎస్‌కె.ఫజులుల్లా ఆధ్వర్యంలో 70 మంది పోలీసుల సహకారంతో చెత్త తరలించడానికి సమాయత్తమయ్యారు. కార్మికులను వెళ్లిపొమ్మని హెచ్చరించారు. తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాడతామని కార్మికులు తెగేసి చెప్పారు. దీంతో పోలీసులు కార్మికులను బలవంతంగా జీపులలో ఎక్కించారు. కార్మికులను వదలేయమని వారికి మద్దతుగా ప్రజాసంఘాల నాయకులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. పోలీసుస్టేషన్ వరకు వెళ్లాక ప్రజాసంఘాల నాయకులను కూడా అరెస్టు చేసి స్టేషన్‌లో కూర్చోబెట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు, పల్లాపల్లి ఆంజనేయులు, కెవిపిఎస్ మండల కార్యదర్శి టి.రామారావు, రైతుసంఘం మండల కార్యదర్శి కె.చిన్నపురెడ్డి, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సిఐటియు) జిల్లా ఉపాధ్యక్షులు ఇట్టానాగయ్య పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌పై సమీక్ష

ప్రజాశక్తి-సంతనూతలపాడు

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వికసిత్ భారత్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో కే రాఘవేంద్ర ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ఎంఈఓ-2 డి వెంకారెడ్డి కార్యాలయ ఏఓ డిఎస్‌వి ప్రసాద్ ఏపిఎం బి సుధాకర్‌రావు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోయినది

మార్కాపురం పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలోని సర్వే నెంబరు 427లో విస్తీర్ణం 0.05 సెంట్లు కలిగిన స్థలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ జిరాక్స్ తీయించేందుకు మార్కాపురం వస్తుండగా వేములకోట పరిధిలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాల సమీపంలో పోయినది. వెదికినా కనిపించ లేదు. డాక్యుమెంట్ నెంబరు: 450/1984. ఎవరికైనా దొరికినయెడల తమకు అందజేయగలరని మనవి.

వారసులు
దారివేముల జోబ్
విజయ శ్వేత
ప్రశాంత్ కుమార్
సెల్ : 8897643897.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No :136/2023
in
OS No : 32/2023

Between:-
గుత్తా శ్రీనివాసరావు ....పిటీషనరు
మరియు
గుత్తా వేణు వగైరాలు ....రెస్పాండెంట్లు
To
R3) గుత్తా రమాదేవి W/o లేటు కృష్ణ,
యజ్ఞశాలపేట, కారంచేడు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.10-01-2024న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పైకోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ: 10-01-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను
అండర్ ఆర్డరు 5 రూల్స్ 1 & 5 ఆఫ్ సి.పి.సి
కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.355/2021

సయ్యద్ రషీద్‌అహమ్మద్ .. వాది
వర్సెస్
సయ్యద్ జహీరాబి వగైరాలు .. ప్రతివాదులు
టు
3వ ప్రతివాది :
సయ్యద్ షాజియా
డాటర్ ఆఫ్ జాకీర్ హుస్సేన్, ముస్లిం,
వయస్సు 26 సం.లు, సాకిన్: పీర్లమాన్యం ,
పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం,
ప్రకాశం జిల్లా

పై నెంబర్ దావా పరిహారములు పొందగోరి బాగా పంపకముల కొరకు వాది మీ పైన దావా దాఖలు చేసి ఉన్నారు. గనుక మీకు ఆక్షేపణలు న్నచో తేదీ:22-01-2024న పగలు 10.30 గంటలకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోనేది. లేనిచో మిమ్ములను ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెలుసు కొనేది.

// బైఆర్డర్ ఆఫ్ ది కోర్ట్ //
వాయిదా తేదీ : 22-01-2024

సాదు కొండలరావు,
వాది తరపు న్యాయవాది,
కనిగిరి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440432595

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.25/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.CH.VENKATA RAO AND OTHERS ... OPPONENTS
TO
OPPONENT NO:2. MR.CHIPPALA RAGHURAJU, S/O.CH.SASTRULU, R/O.D.NO.6-151/2, VARMAPURAM (V), KOTHAPALEM (P), NIZAMPATNAM (M), BAPATLA DIST.
OPPONENT NO.3 MR.KOKKILAGADDA NAGARAJU, S/O.NAGESWARA RAO, R/O.D.NO.9-35-160, UPPUDI ROAD, 13TH WARD, REPALLE. BAPATLA DIST.
OPPONENT NO:4.MR.KANNA VEERA RAGHAVAIAH, S/O.NAGA PUNNAIAH, R/O.D.NO.9-35-161, 13TH WARD, UPPUDI ROAD, TALAPALA VARI STREET, REPALLE. BAPATLA DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.2,3 and 4 of you and 2 others for recovery of Rs.4,82,642/- (Rupees FOUR LAKHS EIGHTY TWO THOUSAND SIX HUNDRED AND FORTY TWO ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent Nos.2,3 and 4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 32/2023

Between:-
గుత్తా శ్రీనివాసరావు ....వాది
మరియు
గుత్తా వేణు వగైరాలు ..... ప్రతివాదులు
To
D3) గుత్తా రమాదేవి W/o లేటు
కృష్ణ, యజ్ఞశాలపేట, కారంచేడు, బాపట్ల జిల్లా.

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది.10-01-2024 న ఉ.10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేని ఏడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును .

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ: 10-01-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.24/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.K.R.KOTESWARA RAO AND OTHERS ... OPPONENTS
TO
OPPONENT NO:3. MR.DAGGUBATI SRINIVASA RAO, S/O.D.ANJAIAH, R/O.D.NO.4-135/A, YAGNASALA PETA, KARAMCHEDU (P&M), BAPATLA DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 3 others for recovery of Rs.4,92,070/- (Rupees FOUR LAKHS NINETY TWO THOUSAND AND SEVENTY ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
IA No :192/2023
in
OS No : 32/2023

Between:-
గుత్తా శ్రీనివాసరావు ....పిటీషనరు
మరియు
గుత్తా వేణు వగైరాలు .... రెస్పాండెంట్లు
To
R3) గుత్తా రమాదేవి W/o లేటు కృష్ణ ,
యజ్ఞశాల పేట, కారంచేడు, బాపట్ల జిల్లా.

పైనంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేంనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 10-01-2024న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినిది. లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేదీ: 10-01-2024

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీ రమణి
న్యాయవాదులు, పర్చూరు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.102/2023

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.V.VENKATESWARLU AND OTHERS ... OPPONENTS
TO
OPPONENT NO.2 MR.BILLA RAKESH BABU, S/O.B.NAGESWARA RAO, W/AS. ASST.EXE.ENGINEER, O/O. E.E., VELI GONDA PROJECT DIVISION, DORNALA (P&M), PRAKASAM DIST. R/O.D.NO.8-95C, MALA COLONY, KARUMANCHI, TANGUTUR (M), PRAKASAM DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.2 of you and 5 others for recovery of Rs.1,83,091/- (Rupees ONE LAKH EIGHTY THREE THOUSAND NINETY ONE ONLY) and the same is posted to 20-01-2024 for the appearance of you i.e., Opponent No.2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం
ఎస్.సి కాలనీ, సోమవరప్పాడు
మేదరమెట్ల(గ్రా), కొరిశపాడు(మం), బాపట్ల జిల్లా

e-Procurement Tendar
NIT NO.TTD-62026(GEN)/8/2023 EE VI Dt : 18-12-2023

దేవాలయ నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కొరడమైనది. వివరములకు https://tendar.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో, ఒంగోలు
జి.డబ్ల్యు.ఓ.పి.32/2023

బిట్వీన్
పత్తిపాటి శ్రీవిద్య ....పిటీషనరు
వర్సెస్
పత్తిపాటి శ్రీనివాసరావు ...రెస్పాండెంట్

పిటిషనరు అయిన పత్తిపాటి శ్రీవిద్య దిగువ షెడ్యూలు ఆస్తులు తన మైనరు కుమార్తెలయన పత్తిపాటి రత్నవాహిని మరియు పత్తిపాటి నీతూ చంద్రలకు కుటుంబ ఆస్తుల విభజనలో వారి భాగముగా వచ్చేననీ, సదరు పిల్లలు తన సంరక్షణలో ఉన్నారని వారి అవసరముల దృష్ట్యా పిటీషనరు ను మైనర్లకు గార్డియన్‌గా నియమించవలెననయూ ,షెడ్యూల్ ఆస్తులు విక్రయించుటకు అనుమతినీయ వలసినదిగా కోరుతూ పై నెంబరు పిటిషన్ దాఖలు చేసి యున్నారు సదరు పిటిషన్ పై ఎవరికైననూ ఎట్టి ఆక్షేపణలు ఉన్నయెడల తేది 05.01.2024 న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలియజేయ గలరు

షెడ్యూలు

పత్తిపాటి రత్న వాహిని ఆస్తి :

ఐటెం నెం : 1 ప్రకాశం జిల్లా(ప్రస్తుతం బాపట్ల జిల్లా) పర్చూరు మండలం దేవరపల్లి గ్రామ సర్వేనెం.118/1 లోని య2. 41 సెంట్ల కుహద్దులు తూర్పు బీపత్తిపాటి శివ నాగేశ్వరరావు గారి భూమి, దక్షిణం :వాగు పోరంబోకు, పడమర: గుట్టా సుబ్బారావు భూమి, ఉత్తరం: తెలప్రోలు వేణుబాబు భూమి, ఈ హద్దులలోని య 0.80 సెంట్లు.

ఐటం నెం. 2 :
డిటో గ్రామం, సర్వేనెం.114/1 లోని య 2.14 సెంట్లు, తూర్పు: C -షెడ్యూల్ భూమి
దక్షిణం : వెలగా అదినారాయణ భూమి.
పడమర: ముప్పాళ్ళ సాంబశివరావు భూమి,
ఉత్తరం : ముప్పాళ్ళ నాగేశ్వరరావు భూమి,
ఈ హద్దులలోని య 0.45 సెంట్లు

ఐటమ్ నెం. 3 డిటో గ్రామం - సర్వే నెం.153/3 B-D.No : 1-101కి హద్దులు. **తూర్పు :** చెరువు కట్ట (tank bund) **దక్షిణం :** ముప్పాళ్ళ సాంబశివరావు ఇల్లు, భూమి. **పడమర :** బాట భూమి, **ఉత్తరం :** గోనుగుంట సిద్దయ్య ఇల్లు, భూమి. ఈ హద్దులలోని 593 చ.గ. స్థలంలో ఇల్లు

పత్తిపాటి నీతూ చంద్ర ఆస్తి :

ఐటెం నెం.1 డిటో గ్రామం సర్వే నెం.100- య.8-56 సెంట్లలో య 1.01 సెంట్లు కి హద్దులు. **తూర్పు** : గండు జయ లక్ష్మమ్మ మరియు ఇతరుల ఆస్తి, **దక్షిణం :** దూళిపాళ్ల నాగేశ్వరరావు మరియు ఇతరులు. **పడమర :** సర్కారు డొంక,
ఉత్తరం : పత్తిపాటి శివ నాగేశ్వరరావు భూమి,
ఈ హద్దుల్లోని య 1.01 సెంట్ల భూమి.

ఐటెం నెం.2 : డిటో గ్రామం సర్వే నెం114/1- య 2-14 సెంట్ల లో ని య 0.26 సెంట్లు కు హద్దులు **తూర్పు** : గోనుగుంట్ల రామాంజనేయులు భూమి, **దక్షిణం :** వెలగా ఆదినారాయణ భూమి,
పడమర : షెడ్యూల్ భూమి, **ఉత్తరం** : ముప్పాళ్ళ నాగేశ్వరరావు భూమి, ఈ హద్దుల లో ని య 0.26 సెంట్లు.

ఐటెం నెం.3 : డిటో గ్రామ సర్వే 180/3- ఖాళీ స్థలం ని కు హద్దులు **తూర్పు** : గుండు మోహన్ రావు మరియు ఇతర ఆస్తి, **దక్షిణం** : తెలప్రోలు రత్తయ్య చౌదరి ఇల్లు మరియు భూమి, **పడమర:** పంచాయతీ బజార్, **ఉత్తరం** : గోరంట్ల సాంబశివరావు ఇల్లు భూమి.
ఈ హద్దుల లోని 191 చ.గ ఖాళీ స్థలం

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఇట్లు
N. శ్రీనివాస్ ప్రసాద్
B.అలేఖ్య
B. లక్ష్మీ నారాయణ
G. ప్రవల్లిక
న్యాయవాదులు,ఒంగోలు

ప్రజాశక్తి 3
బుధవారం 3 జనవరి 2024

కనిగిరి అభివృద్ధికి 'ఉగ్ర' గ్యారెంటీలు

(మొదటిపేజీ తరువాయి)

ఐదు గ్యారంటీలకు ఉగ్ర సభ నుంచే హామీ తీసుకోనున్నారు. ముందుగా ఈ ప్రణాళికను ఉగ్రనరసింహారెడ్డి సభలో ప్రస్తావిస్తారు. ప్రజల ఆమోదం పొందాక అనంతరం చంద్రబాబుతో ఐదు గ్యారంటీల అమలుకు హామీ పొందనున్నారు. అధికారంలోకి రాగానే అన్నిటికన్నా ముందు వీటిని అమలు చేసేందుకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఈ పాటికే పార్టీ నేతలతో చర్చించిన ఉగ్ర ఈ ప్రణాళికను సిద్ధం చేశారు. ఇప్పటికే వీటిని ప్రజల్లోకి ప్రసారమాధ్యమాల ద్వారా తీసుకుపోతున్నారు. ఈ ఐదు గ్యారంటీలను పరిశీలిస్తే..

వెలుగొండ ప్రాజెక్టు నీళ్లు కనిగిరి ప్రాంతానికి..

కనిగిరి ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు నీటిని తీసుకువస్తే ఈ ప్రాంతంలో సాగునీటి సమస్య తీరనుంది. ఆరుతడి పంటలకు నీరందుతుంది. ఎక్కువగా ఈ ప్రాంతంలో పండ్ల తోటలున్నాయి. వేసవిలో వేలాది ఎకరాలు ఎండిపోతున్నాయి. కేవలం వర్షాధారంపైనే ఈ ప్రాంతం ఆధారపడింది. వెలిగొండ కోసం కనిగిరి ప్రాంత నేతలు గతంలోనూ అనేక పర్యాయాలు తీవ్రంగా కృషిచేశారు. అప్పట్లో జడ్పీఛైర్మన్‌గా ఉన్న ముక్కు కాశిరెడ్డి జిల్లాకు సిఎం వచ్చినప్పుడల్లా వెలుగొండపై వినతిపత్రం ఇచ్చేవాళ్లు. ఇప్పుడు ఉగ్రనరసింహారెడ్డి దీని అమలుకు పూనుకున్నారు. వెలుగొండ నీటితో ఈ ప్రాంతానికి ఫ్లోరిన్ పీడ కూడా వీడిపోనుంది. అనేక తాగునీటి పథకాలూ వస్తాయి.

ఇంటింటికీ తాగునీరు..

కనిగిరి ప్రాంతంలోని అన్ని మండలాల్లో ఫ్లోరిన్ ఉంది. కిడ్నీలు దీనివల్లే పోతున్నాయి. ఎన్ని పథకాలు పెట్టినా తాగునీరు అందించలేకపోయాయి. సాగర్ జలాలతోనే ఫ్లోరిన్‌కు శాశ్వత పరిష్కారంగా భావించారు. నియోజకవర్గంలో ఇంటింటికీ కుళాయి కోసం వాటర్‌గ్రిడ్ ఏర్పాటు చేసి సాగర్ జలాలను అందించాలని ప్రణాళికలు రూపొందించారు.

త్రిపుల్ ఐటీ కాలేజీ ఏర్పాటు

కనిగిరి–పామూరు మధ్యలో త్రిపుల్ ఐటీ కాలేజీ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఐదు వేల మంది విద్యార్థులు చదువుకుంటారు. వీరి వల్ల ప్రాంతంలో కొంత ఏదోరూపంలో వ్యాపారాలకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. దీని వల్ల విద్యాపరమైన అవకాశాలూ పెరుగుతాయని భావిస్తున్నారు.

పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రం

ఉగ్రనరసింహారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అప్పటి కేంద్ర ప్రభుత్వం ద్వారా నిమ్స్‌ను మంజూరు చేయించారు. ఇక్కడ ప్రభుత్వ భూముల్లో పరిశ్రమలు పెట్టడం ద్వారా పరోక్షంగా గానీ, ప్రత్యక్షంగా గానీ 50 వేల మందికి ఉపాధి దొరుకుతుందని అంచనా వేశారు. పీసీపల్లి మండలంలో కొంత భూమిలో ఏపిఐఐసీ రహదారులు వేసింది. అయితే ఇక్కడ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రోత్సాహం లేక ముందుకు సాగలేదు. ఇక్కడ పరిశ్రమలు పెడితే వలసల నివారణతో పాటు ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందనే ఆలోచనతో ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడ అనేక రకాల పారిశ్రామిక ఉత్పత్తులకు అవకాశాలున్నట్లు అప్పట్లో నివేదికలు రూపొందించారు. ప్రభుత్వ ప్రాధాన్యతల్లో లేక ఇది మరుగునపడింది. ఇప్పుడు ఉగ్రనరసింహారెడ్డి తెరపైకి తెచ్చారు.

నడికుడి-కాళహస్తి రైల్వేలైన్

నడికుడి–కాళహస్తి రైల్వే లైను కనిగిరి నియోజకవర్గంలో పలు మండలాలను కలుపుతూ పోతోంది. దీని పనులు కొనసాగుతున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో ఇంకా మొదలు కాలేదు. అయితే అధికారంలోకి రాగానే దీని పనులు వేగవంతంగా అమలుచేసేలా చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. ఈ ప్రాంతానికి కీలకమైన రైలు మార్గంగా ఉంది. సుధూర ప్రాంతాలకు రైల్వే సౌకర్యం ఏర్పాటవుతుంది. దీన్ని ఉగ్ర తన ఐదు గ్యారంటీల్లో కీలకంగా పెట్టారు.

రూ.5వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చీమకుర్తి

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహకారం అందజేశారు. ఎంఇఒలు వెంకటేశ్వర్లు, శివాజీల చేతుల మీదుగా సిఆర్‌పిలకు రూ.5 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు అక్బర్,చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు ఎస్‌కె.శిలార్, వీరారెడ్డి, చల్లా శ్రీను, సిఆర్‌పిలు బొడ్డు ఏడుకొండలు, వేమా వెంకటరావు, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

జగనన్న 'ఆరోగ్య సురక్ష'



వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం రంగాయపాలెం గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలుకు చెందిన గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఉషబాల, చిల్డ్రన్ స్పెషలిస్ట్ జోత్స్న వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రంగాయపాలెం సర్పంచి గాలి స్వరూప మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో .ఆరోగ్యశ్రీ టీం వెండర్ పెద్దరెడ్డి, పాదర్తి సర్పంచి కట్టా సౌందర్య, ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొనకనమిట్ల : మండల పరిధిలోని నాగరాజుకుంట గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అద్దంకి శ్రీనివాస్‌మూర్తి, రేగడపల్లి సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వర్లరెడ్డి, ప్రభుత్వ వైద్యాధికారులు బాలయ్య, నరేంద్ర, సురేఖ, పంచాయతీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పొదిలి :ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ సుదీప కోరారు. మర్రిపూడి మండలం కూచిపూడి గ్రామ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి పరీక్షలు, జనరల్ మెడిసిన్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వీరబాబు, జనరల్ మెడిసిన్ డాక్టర్ విజయేంద్ర, పీడియాట్రిక్స్ డ్టార్ రోహిణి రెడ్డి, డాక్టర్ నరేష్, కంటి వైద్య నిపుణులు, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ సుకూర్, పంచాయతీ సెక్రెటరీ వి.గాయత్రి, మాచేపల్లి హనుమంతరావు, సచివాలయ సిబ్బంది ఎఎన్‌ఎంలు ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ గ్రామసభలు

ప్రజాశక్తి-పొదిలి

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని గ్రామాలను అభివృద్ధి బాటలో నిలపాలని అధికారులు పిలుపు నిచ్చారు. గుండ్లసముద్రం, రేగలగడ్డ గ్రామ పంచాయతీలలో గ్రామ సర్పంచుల అధ్యక్షతన 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమ గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హెల్త్ క్యాంప్ నిర్వహించారు.క్లాప్ మిత్రాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సుదీప, నాయకులు తన్నీరు శ్రీనివాసరావు, మర్రిపూడి సొసైటీ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ ఎఒ కాసిం పీరా,ఎఒ వెంకటేష్, ఆర్‌డబ్లుఎస్ ఎఇ జైపాల్, కాకర్ల వైద్యాధికారి సాయి రుచిత, గుండ్లసముద్రం రేగలగడ్డ సర్పంచులు భోగసముద్రం వెంకట రత్తమ్మ, జి.మరియదాసు, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, దుర్గాప్రసాద్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పిల్లి హజరత్తయ్యకు పురస్కారం

ప్రజాశక్తి-శింగరాయకొండ



ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం (అరసం) తూర్పు గోదావరి జిల్లా శాఖ తరుపున అందజేస్తున్న పడాల రామారావు పురస్కారం – 2023కు కవి, వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి హజరత్తయ్య ఎంపికయ్యాడు. స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు శత జయంతోత్సవం సందర్భంగా సమాజంలోని అసమానతలను రూపుమాపటానికి కవిత్వాన్ని ఆయుధంగా మలుచుకుని విశేష కషి చేస్తున్న వారికి ఈ పురస్కారం అందజేస్తున్నారు. అందులో భాగంగా తన రచనల ద్వారా సామాజిక రుగ్మతలను పారద్రోల డానికి సేవ చేస్తున్న హజరత్తయ్య ఈ పురస్కారమును ప్రకటించినట్లు అరసం సభ్యులు తెలిపారు. ఈనెల 6న రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవీటి డిగ్రీ కళాశాల నిర్వహిస్తున్న కార్యక్రమంలో హజరత్తయ్యకు అవార్డు అందజేయనున్నారు.

వాటర్ ఫ్రిజ్ బహూకరణ



వాటర్‌ఫ్రిజ్ అందజేస్తున్న దాత

సిఎస్.పురం : మండల పరిధి లోని చెన్నపునాయునిపల్లి ఎంపియుపి పాఠశాలకు గ్రామానికి చెందిన తూనికలు–కొలతలు శాఖ కేంద్ర మాజీ డిప్యూటీ డైరెక్టర్ చిట్టిబొయిన మౌలాలి వాటర్ ఫ్రీజ్‌ను బహూ కరించారు. సిఎస్.పురం ఎంఇఒ–2 ఆర్.కొండారెడ్డి, పిసిపల్లి ఎంఇఒలు జి.సంజీవి, ఆర్.శ్రీనివాసులు చేతుల మీదుగా వాటర్ ప్రిజ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాంద్‌బాషా, ఉపాధ్యాయులు షరీఫ్, దుర్గ, సిద్దయ్య, మధు, పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

శివారెడ్డి చిత్రపటానికి నివాళి

దర్శి : తాళ్లూరు మండలం మాధవరం గ్రామంలో వైసిపి కార్యకర్త తూము శివారెడ్డి తల్లి దశదిన కర్మ మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పాల్గొని శివారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు పోశం మధుసూదన్‌రెడ్డి, రామిరెడ్డి, మోషే పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఆటో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్న డ్రైవర్ తీవ్ర గాలయ్యాయి. ఈ ఘటన మార్టూరు సమీపంలోని కోనంకి పాండురంగ స్వామి ఆలయం వద్ద జాతీయ రహదారిపై మంగళవారం చోటు చేసుకుంది. హైవే మొబైల్ సిబ్బంది కథనం ప్రకారం.. విజయవాడ రణధీర్ నగర్‌కు చెందిన సూరిబాబు బాడుగ నిమిత్తం ఒంగోలు వెళ్లాడు. అనంతరం తన స్వగ్రామం విజయవాడకు వెళ తుండగా కోనంకి సమీపంలోని పాండురంగ స్వామి ఆలయం వద్ద ఆటో అదుపుతప్పి జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సూరిబాబు ని 108 వాహనంలో మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరు సర్వజన సమగ్ర వైద్యశాలకు తరలించారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

చెరుకు తోట దగ్ధం

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

అగ్ని ప్రమాదంలో చెరుకు తోట దగ్ధమైంది.ఈ ఘటన మండల పరిధిలోని వేములకోట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జనుముల ప్రసాద్ అనే కౌలు రైతుకు చెందిన 1.5 ఎకరాల్లో పంట దగ్ధమైంది. సుమారు రూ.2.50 లక్షల మేర నష్టం వాటినట్లు బాధిత రైతు తెలిపాడు. తన పొలానికి కూత వేటు దూరంలోనున్న రియలేస్టేట్ వ్యాపారి తన వెంచర్‌లోని కంప కాలుస్తుండగా నిప్పు రవ్వలు ఎగిసిపడి తన తోటకు వ్యాపించి పంట దగ్ధమైనట్లు ఆయన తెలిపారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-పిసిపల్లి

ఎంపిడిఒ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ చేతుల మీదుగా పింఛను పంపినీ చేశారు. ఒక్కొక్కరికీ రూ.3 వేల వంతున పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.శ్రీనివాసరెడ్డి, ఇఒఆర్‌డి డి.మల్లేశ్వరి, ఎంపిపి అత్యాల జఫన్య, జడ్‌పిటిసి లక్ష్మీప్రసన్న ఓకేరెడ్డి, ఎసిఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డి, వైసిపి యూత్ నాయకుడు మేకల మాల్యాద్రి, ఎంపిటిసి భూమిరెడ్డి కొండారెడ్డి, మైలా రవణమ్మ, గుంటగాని భాస్కర్, పిసిపల్లి సర్పంచి టి. మరియమ్మ, ఎస్.జేమ్స్, డి.మహేష్‌నాగ్, వై. మోహన్‌రెడ్డి, బి.దత్తాత్రేయరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : లబ్ధిదారులకు ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పింఛన్లు అందజేశారు. ఒక్కొక్కరికీ రూ.3 వేల వంతున పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీవో లలిత, సింగిల్ విండో చైర్మన్ యక్కంటి శ్రీనివాసరెడ్డి, సచివాలయ కన్వీనర్ మద్ది తిరపతయ్య, వైస్ ఎంపీపీలు కొదమల్ల బెంజిమెన్, రుద్రపాటి శోభ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కస్తాల బాలాజీ,సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పంచి కత్తి రాజారావు,ఆదినారాయణ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామకష్ణ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి- కొమరోలు

మండల పరిధిలోని ఇడమకల్లు గ్రామానికి 18 కుటుంబాల వారు టిడిపిలో చేరారు. టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారిలో బద్దేటి మోహన్ రావు, మల్లెపోగు అశోక్ కుమార్, బుక్క ఏసోబు, దమ్మారపు ఏసుదాస్, దమ్మారపు ప్రకాష్, మీగడ నరసయ్య, బద్దేటి శ్రీధర్, బుక్క నోవా, దమ్మారపు చినప్ప, బుక్కా ఆనంద్, అంచుల రాజమణి, బద్దేటి లాజర్, దమ్మారపు ప్రభుదేవా, బుక్కా ప్రేమ్ కుమార్, దమ్మారపు రాజు, మిగడా మరియాదాస్, మిగడా ఏసేబు మీగడ నరసయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రవికుమార్, టిడిపి యూత్ మండల యూత్ అధ్యక్షుడు షేక్ నబి తదితరులు పాల్గొన్నారు.

6న గ్రూప్-2పై అవగాహన సదస్సు

ఎమ్మెల్సీ లక్ష్మణరావు హాజరు

ప్రజాశక్తి-చీరాల

విద్యావేత్త కేఎస్ లక్ష్మణరావుచే గ్రూప్-2 అవగాహన సదస్సు ఈనెల 6వ తేదీ శనివారం సాయంత్రం 4:30 గంటలకు స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు సదస్సు నిర్వాహకులు పి జయశీలరావు, కుర్ర రామారావు తెలియజేశారు. ఈ సదస్సులో కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ, విద్యావేత్త, పోటీ పరీక్షల నిపుణులు కేఎస్ లక్ష్మణరావు పాల్గొని గ్రూప్-2 పరీక్ష పట్ల అవగాహన కల్పిస్తారని, గ్రూప్-2 సిలబస్‌కు సంబంధించిన విషయాలు ప్రామాణికమైన పుస్తకాలు, ప్రిపరేషన్ ప్రణాళిక వంటి అంశాలను బోధిస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సుమారు 900 ఎగ్జిక్యూటివ్ మరియు నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో చీరాల పరిసర ప్రాంత నిరుద్యోగ అభ్యర్థుల ప్రయోజనం కోసం ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సుకు హాజరైన వారికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ - ఆంధ్రుల చరిత్ర మరియు భారత సమాజం అను పుస్తకాలను ఉచితంగా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునేవారు ఈ నెంబర్లలో 94406 66193, 98498 81826 తమ పేర్లను నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ పి సునీత, యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు బి భిక్షాలు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానీ బాషా, డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్‌దాస్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, డివైఎఫ్ఐ నాయకులు సాయిరాం, ఎస్సీ ఎస్టీ సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కుర్చీలు అందజేసిన దృశ్యం

అంగన్వాడీలకు 'అనగాని' కుర్చీలు

ప్రజాశక్తి-రేపల్లె

అంగన్వాడీ సెంటర్లో జరిగే మీటింగ్‌లలో కూర్చొటానికి కుర్చీలు అందజేసినట్లు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇటీవల అంగన్వాడీలు చేస్తున్న దీక్షకు మద్దతు తెలిపేందుకు శిబిరాన్ని సందర్శించిన టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ దృష్టికి అంగన్వాడీలు కుర్చీలు కూడా లేవని తీసుకొచ్చారు. సెంటర్‌కు 192 కుర్చీలు ఇవ్వమని అంగన్వాడీలు కోరారని చెప్పారు. వెంటనే స్పందించిన అనగాని మంగళవారం కుర్చీలను అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిపి రామారావు, జివి నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్, వడ్డీ లక్ష్మోజీ, సూరగాని సోములు, వాకా వెంకటేశ్వరరావు, యరగళ్ల ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖంగా ఉండటం అభినందనీయం

ప్రజాశక్తి-వేటపాలెం

ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రముఖంగా ఉండటం అభినందనీయమని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తూనుగుంట శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఆర్యవైశ్యులు సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రముఖంగా ఉండటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మండల శ్రీనివాసరావుని ఘనంగా సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం పొట్టి శ్రీరాములు పోరాట సమితి కన్వీనర్‌ను సన్మానించింది. ఈ కార్యక్రమంలోఆర్యవైశ్య కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఊటుకూరి కోటి స్వామి గుప్తా, సెక్రటరీ మాజేటి వెంకట సుబ్బారావు, ట్రెజరర్ నారాయణ నాగభూషణం, ఆంధ్రప్రదేశ్ పొట్టి శ్రీరాములు పోరాట సమితి కన్వీనర్ గుడివాడ వేణుగోపాల్, దేవస్థానం అధ్యక్షులు ప్రత్తి ముత్తు కుమరన్, సెక్రటరీ శ్రీరామ్ గోవర్ధన్ పాల్గొన్నారు.

దున్నపోతుకు అర్జీ

- అంగన్‌వాడీల వినూత్న నిరసన
- 22వ రోజు కొనసాగిన సమ్మె

చీరాల: ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా అంగన్వాడీలు ప్రదర్శనగా వెళ్లి మంగళవారం దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. గత 22 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు. మంగళవారం దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. మూడో తేదీ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం ఉంది. అప్పటికీ ప్రభుత్వం పరిష్కారం చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ రోజు కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ నాయకులు ఎన్ బాబురావు, మేడా వెంకట్రావు పాల్గొని మద్దతు తెలియజేశారు. ఐక్యంగా పోరాడాలని, రాష్ట్రంలోని ప్రజా సంఘాలు, అనేక పార్టీలు అండగా ఉంటాయని అన్నారు. విజయం సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, ప్రమీల, జి సుజీవన, బ్యూలా, సులోచన శిరీష తదితరులు పాల్గొన్నారు.

పంగులూరు: న్యాయమైన తమ డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని, పంగులూరు మండలం అంగన్వాడీలు చెప్పారు. గత 22 రోజులుగా పంగులూరు తహశీల్దారు కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలు, మంగళవారం కూడా సమ్మెను కొనసాగించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, సమ్మెను ఆపేది లేదని అన్నారు. అనంతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్: ఇంకొల్లు మండలంలో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. గ్రామ గ్రామాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఇడుపులపాడులో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. నూతన సంవత్సరం రోజు మంచి తీపి కబురు వింటామని అనుకున్న కార్యకర్తలకు చేదే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇడుపులపాడులో వినూత్నంగా దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి తమ నిరసనను తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీలు చేస్తున్న పోరాటానికి ఇడుపులపాడు గ్రామ టిడిపి నాయకులు పేర్ని బాపయ్య, గోరంట్ల రంగయ్య, కరణం హరిబాబు, గోరంట్ల నాగేశ్వరరావు, పాలెపు చక్రవర్తి, చెరుకూరి శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు బొగ్గరపు శంకర్రావు, కందిమళ్ల రామకోటేశ్వరావు మద్దతు తెలిపారు. ఇంకొల్లు సిఐటియు మండల కార్యదర్శి నాగండ్ల వెంకటరావు మాట్లాడుతూ దున్నపోతుకి డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చినా ప్రభుత్వానికి చలనం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్తల మొర ఆలకించలేదన్నారు. నేడు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడికి మండలంలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు అందరూ కదలి రావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు లీడర్లు బిక్కి సరళ, లక్ష్మీ కుమారి, దేవమణి, సుజాత, లత, పద్మ, అనురాధ, భారతి, జ్యోతి, రేవతి, దేవమ్మ, రాజ్యలక్ష్మి, కస్తూరి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మార్టూరు రూరల్: ప్రభుత్వం మొండి వైఖరి విడనాడి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు డిమాండ్ చేశారు. 22 రోజులుగా రోడ్లపై కూర్చుని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉంటోందని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు వస్తాయి.. పోతాయి.. కానీ అంగన్వాడీ వ్యవస్థ అక్కడే ఉంటుందని, ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. అంగన్‌వాడీల పోరాటానికి సిఐటియు అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. అంగన్‌వాడీల డిమాండ్లు పరిష్కరించకుండా మొద్దు నిద్రపోతున్న ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలంటూ మార్టూరు సెక్టార్ యూనియన్ నాయకులు తాళ్లూరి రాణి, శ్యామల, శాంతి, రాజేశ్వరి, నాగ పుష్పరాణి, కుసుమ ఆధ్వర్యంలో దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు.



చీరాలలో దున్నపోతుకు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీలు

యద్దనపూడి: మండల కేంద్రమైన యద్దనపూడి గ్రామంలో అంగన్వాడీల సమ్మె మంగళవారం 22వ రోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా మంగళవారం దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల హనుమంతరావు మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం అన్యాయం అని అన్నారు. అంగన్వాడీలకు ఎపిసిపి ఎస్ఇఎ జిల్లా అధ్యక్షులు మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, ఎపిటిఎఫ్ అధ్యక్షులు వీరయ్య, ఉపాధ్యాయులు కాలేషావలి, వెంకట నారాయణ, రాణి, రవి, వంశీ, మహేష్, రాజు సమ్మెకు సంఘీభావం తెలిపారు. సమ్మెలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: గత 22 రోజులుగా అంగన్‌వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మెలో మంగళవారం ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ చిష్టి పాల్గొని మద్దతును ప్రకటించారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా కార్యదర్శి పి మనోజ్, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

సంతమాగులూరు: అంగన్వాడీల నిరవధిక సమ్మె, దీక్షలు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు 22వ రోజుకి చేరాయి. మంగళవారం తమ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పశువైద్యశాలలో ఉన్న దున్నపోతు మెడకు చుట్టి నిరసనలు తెలియజేశారు. 22 రోజులుగా నిరసనలు దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం తమ గోడు పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అంగన్వాడీల న్యాయమైన డిమాండ్స్‌ను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే రానున్న రోజుల్లో ఉద్యమాలు ఉధృతంగా ఉంటాయని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మస్తాన్ బి, శ్రీదేవి, ఎస్తేరురాణి, నిర్మల, ఆదెమ్మ, రమణ, మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

నిజాంపట్నం: సమస్యలపై పోరాడుతుంటే పరిష్కారం చూయించకుండా బలవంతంగా విరమింపచేయాలని ప్రభుత్వం చూడటం అన్యాయమని పలువురు పేర్కొన్నారు. మంగళవారం 22వ రోజు సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిజాంపట్నం మండలం నాయకులు ఉషా మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించిన నేపథ్యంలో రేపు జనవరి 3వతేదీ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్లు ముట్టడిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నిజాంపట్నం మండలం నాయకులు రాజేశ్వరి, గాయత్రి, ధనలక్ష్మి, నాగదేవత, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె: అంగన్వాడీల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వం విఫలమయ్యిందని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ నిరసన 22వ రోజు సమ్మెలో భాగంగా రాష్ట్రకమిటీ పిలుపుమేరకు ప్రభుత్వానికి చలనం లేదని, దున్నపోతు మీద వానపడినా స్పందించనట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. ప్రభుత్వం బెదిరింపులకు దిగడం శోచనీయమని, 5వ తేదీ లోపు విధులో చేరకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ల ద్వారా బెదిరించడం అన్యాయమని అన్నారు. ప్రభుత్వం చేతనైతే సమస్యలు పరిష్కరించాలి ఇలాంటి బెదిరింపులకు అంగన్వాడీలు భయపడరని సమ్మె శిబిరానికి పలు ప్రజాసంఘాలు, సిఐటియూ బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, పట్టణ ఆదర్శ వేదిక కన్వీనర్ వై కిషోర్, ఇతర ప్రజా సంఘాల నాయకులు కే రమేష్, బి అగస్టీన్ తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై మేరీమణి, డి జ్యోతి, ఎన్ కృష్ణకుమారి నిర్మలజ్యోతి, శివలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చెరుకుపల్లి: అంగన్వాడీ కార్యకర్తలపై ప్రభుత్వం తాటాకు చప్పుళ్ళు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి చిష్టి అన్నారు. 22వ రోజు చెరుకుపల్లిలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. నూతన సంవత్సరంలో కూడా అంగన్వాడీలు తమ సమ్మెను కొనసాగించడం అభినందనీయమని, మీ వెనకే ప్రజలందరూ ఉన్నారని అన్నారు. ఐదో తేదీలోగా విధులలో చేరకపోతే తొలగిస్తామని అధికారులు ఉత్తర్వులు ఇవ్వడం సబబు కాదని ఆయన అన్నారు. అంగన్వాడీల సమస్యల పట్ల ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకొని వారికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి-అద్దంకి

అంగన్‌వాడీల సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. తమ సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు సమ్మె విరమించేది లేదని అంగన్వాడీ కార్యకర్తలు గత 22 రోజుల నుంచి సమ్మె చేస్తున్నారని సిఐటియు నాయకురాలు జి శారద అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు 22వ రోజు సమ్మె దీక్షాశిబిరాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు వివిధ రూపాల్లో వినూత్నంగా నిరసనలు తెలియజేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలన్నారు. కార్యకర్తలకు జీతాలు 26 వేలు అందించాలన్నారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మంద జోసఫ్ అంగన్‌వాడీ సమ్మె శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావాన్ని ప్రకటించారు. ప్రభుత్వం డిమాండ్లు నెరవేర్చేంతవరకు పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలతో పాటు బిఎస్పి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నాం: జెడి శీలం

ప్రజాశక్తి-అద్దంకి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం కోసం పార్టీని వీడి అవతల పార్టీలకు వెళ్లిన నాయకులకు, మిత్రులకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం పలుకుతుందని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం అన్నారు. మంగళవారం జెడి శీలం బృందం నియోజకవర్గంలోని 5 మండలాలు, పట్టణ అధ్యక్షులతో స్థానిక బంగ్లా రోడ్‌లోని ఆర్అండ్‌బి బంగ్లాలో ప్రత్యేక సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో జెడి శీలం మాట్లాడుతూ జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసి విశిష్ట సేవలు అందించి అప్పటి విపత్కర పరిస్థితిలో పార్టీని వీడి అవతలి పార్టీలోకి వెళ్లిన ప్రతి ఒక్కరినీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు జెడి శీలం మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కోరే సురేంద్రబాబు, వెంకయ్య, కే సుబ్రహ్మణ్యం, ఓ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు, కన్వీనర్‌లు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో ఆనందబాబు విస్తృత పర్యటన

ప్రజాశక్తి-వేమూరు

వేముల నియోజకవర్గంలో ఆయా మండలాల్లో మంగళవారం మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు విస్తృత పర్యటన చేపట్టారు. అమృతలూరు మండలం పేపర్ గ్రామానికి చెందిన మద్దాల మత్తయ్య ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి కుటుంబాన్ని ఓదార్పు అందించారు. అలాగే అదే మండలానికి చెందిన మోపర్రు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొడాలి నాగయ్య భార్యలక్ష్మి అనారోగ్యంతో చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించారు. అదేవిధంగా వేమూరు మండలం చదలవాడ గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అత్తోట సత్య ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఆయనను పరామర్శించి కుటుంబానికి భరోసా ఇచ్చారు. అమతులూరు మండలం కోరుతాడిపర్రు గ్రామానికి చెందిన కుందేటి లక్ష్మీనారాయణ గురుస్వామి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి తెనాలి హెల్త్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించారు.

దున్నపోతుకు అంగన్‌వాడీల వినతి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు పలు చోట్ల దున్నపోతులకు వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఒంగోలు, టంగుటూరు పొదిలి, కొండపి, మర్రిపూడి, కంభం, కనిగిరి తదితర ప్రాజెక్ట్‌ల పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి నిరసన తెలియజేశారు. అంగన్‌వాడీల సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతు తెలియజేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించని ప్రభుత్వ తీరును ఖండిస్తూ దున్నపోతు వేషంలో మహిళలు నిలబడగా అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షుడు దామా శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతన ఇవ్వాలని, అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి.మహేష్, యూనియన్ నాయకులు కెవి.సుబ్బమ్మ, హేమీమా, జ్యోతి, ప్రశాంతి, నిర్మల, పద్మ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే ఎన్నికల్లో తమ సత్తా చూపుతామనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బలు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజుకుమారి, సుబ్బులు తతితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టిడిపి నాయకులు కోరారు. అంగన్‌వాడీల సమ్మెకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు దొడ్డా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ



దర్శిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు మోటాటి వెంకట సుబ్బారెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, తెలుగు రైతు మండల అధ్యక్షుడు మీనుగ కాశయ్య, అక్కి శ్రీనివాసరెడ్డి, సందడి మస్తాన్‌రెడ్డి,టిడిపి ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు గోన వెంకటయ్య, తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి కేలం చంద్రశేఖర్‌రెడ్డి, సిఐటియు నాయకుడు రాయల మాలకొండయ్య పాల్గొన్నారు.



హనుమంతునిపాడులో దున్నపోతుకి అంగన్‌వాడీల వినతి

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, అంగలకుర్తి బ్రహ్మయ్య, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల :అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫి కోరారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు నాతాని ధనలక్ష్మి, జయప్రద, రమాదేవి, వెంకటసుబ్బమ్మ,రజిని పాల్గొన్నారు.

పొదిలి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు దున్నపోతుకు అర్జీ అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు రాస్తారోకో చేపట్టారు. అనంతరం దున్నపోతుకు అర్జీ అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అచ్చమాంబ, బాలమ్మ, నాగజ్యోతి, ప్రశాంతి, సుజాత, అజిత, లక్ష్మి, ఫాతిమా, ఉప్పు నారాయణ, మోహన్‌రావు, సందు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంభం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, సిఐటియు మండల కార్యదర్శి షేక్ ఖాజావలి, సిపిఎం నాయకులు దానం, కంభం, అర్ధవీడు, బేస్తవారిపేట మండలాల అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు ఎక్కంటి రాధమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించిన అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించారు. అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహిస్తున్న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆది,పద్మావతి, సుధారాణి, దమ్ము పద్మావతి, నారాయణమ్మ, లలితమ్మ, సౌజన్య పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేసిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పట్టని వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామ సుబ్బులు, డివైఎఫ్‌ఐ నాయకులు నరేంద్ర, ఐద్వా నాయకులు షేక్ బషీరా, శాంత కుమారి, ప్రసన్న పాల్గొన్నారు.

పొదిలి : అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి డిమాండ్ చేశారు. మరిపూడిలో అంగన్‌వాడీలు 21వ రోజు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం కొనసాగుతుందన్నారు. సిఐటియు నాయకుడు ఎం. రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో దున్నపోతుకి వినతి ఇస్తున్న అంగన్‌వాడీలు



కనిగిరిలో దున్నపోతుకి వినతి ఇస్తున్న అంగన్‌వాడీలు



మద్దిపాడులో దున్నపోతుకి వినతి ఇస్తున్న అంగన్‌వాడీలు



పొదిలిలో దున్నపోతుకి వినతి ఇస్తున్న అంగన్‌వాడీలు

చంద్రబాబు సభను జయప్రదం చేయాలి

ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దామచర్ల పిలుపు

ప్రజాశక్తి -కనిగిరి

చంద్రబాబు తోనే రాష్ట్ర అభివద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. ఈనెల 5న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం పూరించేందుకు కనిగిరి వస్తున్నారు. అందులో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చాకిరాల రోడ్డు మార్గంలో సభా ప్రాంగణం, హెలిపాడ్, పామూరు రోడ్డులో ఏర్పాటు చేస్తున్న పార్కింగ్ ప్రాంతాలను టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ అభివద్ధి మరిచి సంక్షేమం పేరుతో సంక్షోభ పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వం తీరును ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు సాధన తోనే కనిగిరి ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే స్వామి, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు ముచ్చుమారి చెంచి రెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి వెంకట్ రెడ్డి, షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, నుదురుపాటి సుబ్బయ్య, చింతలపూడి తిరుపాలు, గుడిపాటి ఖాదర్, బాలు ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కొండపి : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు కోరారు. స్థానిక టిడిపిలో కార్యాలయంలో టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తుల నారాయణస్వామి, గుండపనేని రామూర్తినాయుడు, యనమద్ని వెంకటేశ్వర్లు, పెట్లూరు ఉపసర్పంచి మూలె రామారావు పాల్గొన్నారు.

పామూరు : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక శేషు మహా థియేటర్లో టిడిపి కార్యకర్తలతో అడుసుమలి ప్రభాకర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గుంటుపల్లి దశరథ రామయ్య, హుస్సేన్‌రావు, సుబ్బారావు , శ్రీనివాసరావు ,నాగ శేషు, అమీర్ బాబు, రమణయ్య, మౌలాలి , రఫీ , హజరత్, సత్యం ,మోషే ,రమాదేవి , నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న చంద్రబాబు ఎన్నికల శంఖారావం సభను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పరిశీలకులు వేములకొండ శ్రీనివాసరావు, జడ్డారావు, టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, వర్ల వలరాజు, మెట్టు శ్రీనివాసరెడ్డి, యేర్వ మల్లికార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల : ఈనెల 5న కనిగిరిలో నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గం క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. టిడిపి మండల అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభుపాల్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, ఎస్‌సి సెల్ జిల్లా అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, తెలుగు రైతు మండల అధ్యక్షుడు మినీగ కాశయ్య పాల్గొన్నారు.

దర్శి : కనిగిరిలో ఈనెల 5న నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభను జయప్రదం చేయాలని మాజీ మంత్రి, దర్శి నియోజకవర్గ పరిశీలకుడు పత్తిపాటి పుల్లారావు కోరారు. టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఒంటి కాలిపై నిల్చోని నిరసన



ఒంగోలులో ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు



మార్కాపురంలో ఒంటికాలిపై నిల్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు ఒంటి కాలిపై నిల్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడాన్ని తప్పుపట్టారు. చర్చల పేరుతో కాలయాపన చేయకుండా కార్మికుల కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలన్నారు. లేని పక్షంలో సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికుల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూసే అధికారుల వైఖరిని ఖండించారు. కార్మికుల సమస్యను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. తొలుత కార్మికులు మస్టర్ పాయింట్ల వద్ద పోటీ కార్మికులు పారిశుధ్య పనులు నిర్వహించడాన్ని అడ్డుకున్నారు. క్యాబ్ ఆటోలను తిరగనివ్వకుండా అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి.హుస్సేన్, యూనియన్ నాయకులు టి.విజయ, వెంకటేశ్వర్లు, రంతపోటి శ్రీనివాసరావు, కె బాలకృష్ణ, మోహన్‌రావు, విజయ, శ్రీలక్ష్మి, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

మార్కాపురం రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు డి. సోమయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రిమున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయలేదన్నారు. కనీస వేతనం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)జిల్లా అధ్యక్షుడు కొండబోయిన సుబ్బరాయుడు, గొట్టం హరికష్ణ, సలాం ఖాన్, ఇమాంసాహెబ్, యూసుఫ్, ,రమణ, మొలక చెన్నకేశవులు, గురునాథం నక్క శ్రీనివాసులు, జార్జి, కోటేష్, మహేష్ ,జికుంట్ల విశ్వనాథ్ పాల్గొన్నారు.

కనిగిరి : రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించలేని దుస్థితిలో ఉండటం దురదష్టకరమని ఎమ్మెల్సీ బి. రాంగోపాల్ రెడ్డి, టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహ రెడ్డి విమర్శించారు. తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు వారు మద్దతు తెలిపి మాట్లాడారు. మున్సిపల్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. అప్కాస్ నుంచి మినహాయించాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి.కేశవరావు మాట్లాడుతూ విధి నిర్వహణలో మతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికుల పట్ల వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చార్లెస్, మార్క్ ,గరటయ్య, దస్తగిరి ,రమణమ్మ ,ఈశ్వరమ్మ ,దానియేలు, సిఐటియు నాయకులు బషీరా, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, తమ్మినేని సురేంద్ర, బుల్ల బాల బాబు, గుడిపాటి ఖాదర్, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి, బాలు ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.



ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-మర్రిపూడి

ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను తహశీల్దారు హరిబాబు, డిప్యూటీ తహశీల్దారు భూపతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, వైసిపి నాయకులు ఇనుకొల్లు మాది రెడ్డి, ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.



పొదిలి : ప్రజాశక్తి 2024 క్యాలెండర్‌ను టిడిపి అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి మండల కో ఆర్డినేటర్ ఏడుకొండలు, టిడిపి బీసీసెల్ జిల్లా కో ఆర్డినేటర్ కనకం వెంకట్రావు,బీసీ నాయకుడు, తలమళ్ళ మాజీ సర్పంచి వీర్ల శ్రీనివాసులు, బోగాని సుబ్బారావు, వేల్పుల కష్ణం రాజు. రవిచంద్ర, చాగంటి వెంకటేశ్వర్లు, రాంబాబు, పెమ్మని రాజు తదితరులు పాల్గొన్నారు.

చైల్డ్ ప్రొటెక్షన్ సమావేశం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల పరిధిలోని గోళ్లవిడిపి, గురిజేపల్లి, బోయలపల్లి, గంగపాలెం, నర్సాయిపాలెం గ్రామాలలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సార్డ్స్ సంస్థ ఎపిఎం మరియబాబు మాట్లాడుతూ గ్రామంలో 18 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన బాల బాలికలకు రక్షణ కవచంలా చైల్డ్ ప్రొటెక్షన్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి ముండ్ల సుప్రియ, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, విఆర్‌ఒలు, విఆర్‌ఎలు, ఆశా వర్కర్లు, ఎఎన్‌ఎంలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఎంట్రీలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గంలో ఓటరు డబుల్ ఎంట్రి ఓట్లపై అధికారులు దృష్టి సారించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నారదముని తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో అధికారులు, నాయకులతో మంగళ వారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారదముని మాట్లాడుతూ నియోజకవర్గంలో డబుల్ ఎంట్రీ ఓట్లు 1536 ఉన్నట్లు తెలిపారు. వాటిలో ఇప్పటికీ 280 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. శింగరాయకొండ మండలంలో 98 డబుల్ ఎంట్రీ ఓట్లు పెండింగ్ ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేయాలని తహశీల్దారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల తహశీల్దారు, నాయకులు పాల్గొన్నారు.

ఎఎన్‌ఎంలకు అవగాహన

ప్రజాశక్తి -మార్కాపురం రూరల్

రెడ్‌క్రాస్ సంస్థ భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు రెడ్ క్రాస్ మార్కాపురం సబ్ బ్రాంచి చైర్మన్ డాక్టర్ కనకదుర్గ తెలిపారు. స్థానిక శ్రావణి హాస్పిటల్‌లో రెడ్ క్రాస్ కనకదుర్గ అధ్యక్షతన సచివాలయాల ఎఎన్‌ఎం లకు ఫస్ట్ ఎయిడ్, ఆర్ టిపిసిఆర్ పై మంగళవారం అవగాహన కల్పించారు. తొలుత ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ డైనిట్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయ ఎఎన్‌ఎంలకు ఆక్సిజన్ పల్స్ మీటర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ సభ్యురాలు కొల్లి విజయ, సచివాలయ ఎఎన్‌ఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న దృశ్యం

మార్కాపురం రూరల్ : ఈనెల 5,6,7 తేదీల్లో రాజ మహేంద్రవరం లోని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న 2వ అంతర్జాతీయ తెలుగు మహా సభలను జయప్రదం చేయాలని పండిత పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర కుమార్ కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి సాహితీ ప్రియులు అన్నపురెడ్డి వీరారెడ్డి ఆహ్వాన పత్రికలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ ఆంధ్ర మేవ జయతే నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం వ్యాపింప జేయాలనే సంకల్పంతో అంతర్జాతీయ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు భాషా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ బాబు పాల్గొన్నారు.

'శ్రీరామ్'లో 'మహిళా జనరల్ సర్జన్' సేవలు



డాక్టర్ జాస్మిన్‌ను అభినందిస్తున్న డాక్టర్ వంశీకృష్ణ, శాంతకుమారి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు, గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో జనరల్ అండర్ లేపరోస్కోపిక్ సర్జరీ డిపార్ట్‌మెంట్‌లో వైద్య సేవలు అందించేందుకు డాక్టర్ ఎండ్లూరి జెరుషా జాస్మిన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఒంగోలు ఆర్‌టిసి డిపోలో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఎండ్లూరి ప్రభాకర్‌రావు కుమార్తె జాస్మిన్. జెరుషా జాస్మిన్ ప్రకాశం జిల్లాలోనే మొట్టమొదటి, ఏకైక మహిళా జనరల్ అండ్ లేపరోస్కోపిక్ సర్జన్ కావడం విశేషం. పేదలు ప్రతి నెలా మొదటి గురువారం నిర్వహిస్తున్న వైద్య శిబిరంలో మహిళా జనరల్ సర్జన్ సేవలను కూడా వినియోగించుకోవచ్చని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు స్త్రీలు, ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంతకుమారి, ఎముకల వైద్యనిపుణులు డాక్టర్ చాపల వంశీకష్ణ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ జాస్మిన్ పుష్పగుచ్ఛం అందజేసి.. అభినందనలు తెలియజేశారు. అభినందించిన వారిలో వైద్యులు నాగిడి కుమార్‌వర్మ, సానల ధీరజ్‌బాబు, హరికష్ణ ప్రసాద్, నందలూరు సరయు, పొక్కినగారి ఏడుకొండలు, సౌమిత్ర పల్లవ్. జ్యోత్స్న, సంతోష్, హాస్పిటల్ మేనేజర్ సుధాకర్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆర్య ఉన్నారు.

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

పోరుమామిళ్ల, గిద్దలూరు రహదారిలో గిద్దలూరు చివారు ప్రాంతంలోనున్న ఆంజనేయ స్వామి గుడిలో దూదేకుల నడిపి ఖాసింపీరా ఆధ్వర్యంలో ప్రతి మంగళ, శనివారాల్లో అన్నదానం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళ వారం 400 మందికి అన్నదానం చేశారు. ప్రయాణికులు, పరిసర ప్రాంతాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలు, కార్మికులు, పశు కాపరులు, పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాన నిర్వాహకులు ఖాసింపీరాకు పలువురు కతజ్ఞతలు తెలిపారు.

అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో క్షేత్ర స్థాయిలో సర్పంచి తాటిపర్తి వనజ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో అన్ని శాఖల సిబ్బంది ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో పురోగతి సాధిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామారావు,ఉపాధి సిబ్బంది , ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, సచివాలయాల సెక్రెటరీలు, పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు పాదర్తి కోటేశ్వరరావు,వలేటి రవి శంకర్ రెడ్డి, పడిదపు రవికుమార్ పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న దాత

ప్రజాశక్తి-పిసిపల్లి

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని సర్పంచి పోలం లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ సుభాన్ తెలిపారు. స్వయంకషి సేవ సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్ సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను పెదఇర్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళ వారం అందజేశారు. ఈ సందర్భంగా స్వయంకషి సేవా సంస్థ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనం తరం విద్యాబివృద్ధికి, మరియు నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న నాయబ్ రసూల్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సూరా మాల్యాద్రి, ఎంపిటిసి ఎం. కొండయ్య, స్వయంకషి సేవా సంస్థ సభ్యుడు గోదా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు లంకిరెడ్డి జానకి రామిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

'నూతన' వేడుకల్లో

దళితవాడల మధ్య రగడ

ప్రజాశక్తి-వేమూరు

వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలంలోని కిష్కిందపాలెం తోకలవానిపాలెం గ్రామాలలోని దళిత వాడల మధ్య రగడ ఏర్పడింది. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో కిష్కిందపాలెం గ్రామానికి చెందిన కొందరు యువకులు డిజె బాక్స్‌లతో సందడి చేస్తూ సమీపంలోని తోకల వారిపాలెం తుర్పుపాలెం గ్రామాలకు కూడా ఉత్సాహభరితంగా చిందులు వేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో కొందరు యువకులు మద్యం సేవించి తోకలవారిపాలెం గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద అసభ్యకరంగా ప్రవర్తించడంతో తోకలవారిపాలెం గ్రామ యువకులు అటకాయించారు. దీంతో ఇరు గ్రామాల మధ్య యువకులకు తోపులాట జరిగి కొట్లాటకు దారి తీసింది. దీంతో ఇరు వర్గాల్లో కొందరి యువకులకు గాయాలయ్యాయి. సంఘటన సమాచారం తెలుసుకున్న కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మి పోలీసులతో సంఘటన స్థలానికి చేరుకుని ఇరువర్గాలవారిని చెదరగొట్టారు. అంతటితో ఆగకుండా కిష్కిందపాలెం గ్రామానికి చెందిన మరి కొంతమంది యువకులు సోమవారం రాత్రి కూడా తోకల వారి పాలెం గ్రామంపైకి దాడి చేయడానికి ప్రయత్నించగా అదే గ్రామానికి చెందిన గ్రామస్తులు అటకాయించి ఇరు గ్రామాల మధ్య తీవ్రంగా కొట్లాటలు జరగడంతో ఇరు గ్రామాలకు చెందిన యువకులు గాయాలపాలయ్యారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరుగు గ్రామాల్లో 144 సెక్షన్ విధించి పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు. కాగా ఇరు వర్గాలకు చెందిన క్షతగాత్రులు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. దీంతో స్పందించిన రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ ఇరు గ్రామాల దళితవాడ ప్రజలు గొడవలకు పూనుకోవటం సరికాదని ఇరువర్గాల వారిని పిలిపించి రాజీ ప్రయత్నం చేసేందుకు మంగళవారం రాత్రి కొల్లూరు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి చర్చలు జరుపుతున్నారు. ఈ సంఘటనలో భట్టిప్రోలు కొల్లూరు వేమూరు ఎస్సైలు, మరియు పోలీస్ సిబ్బంది ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పికెటింగ్ ఏర్పాటు చేశారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

సెక్యూరిటీ గార్డులకు భద్రత కరువు

సక్రమంగా జీతాలందక ఇబ్బంది పడుతున్న వైనం


ప్రజాశక్తి-చుండూరు

చుండూరు గురుకుల పాఠశాలలోని సెక్యూరిటీ గార్డులకు ఆర్థిక భద్రత కరువైంది. జీతాలు సక్రమంగా అందకపోవడంతో వారు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. 2019 మార్చి నుంచి సేవా సుప్రీమ్ కాంట్రాక్టర్స్ కింద ఆరుగురు సెక్యూరిటీ గార్డులుగా గురుకుల పాఠశాలలో పని చేస్తున్నారు. వీరికి నెలకు జీతం రూ.7,500 ఇస్తున్నారు. అయితే అప్పటి నుంచి కూడా వీరి జీతాలు సక్రమంగా చెల్లించలేదు. మూడు నెలలకు ఒకసారి, ఐదు నెలలకు ఒకసారి, ఏడు నెలలకు ఒకసారి జీతాలు చెల్లిస్తూ వస్తున్నారు. అయినా గురుకుల పాఠశాలలో విధులు నిర్వర్తిస్తూనే ఉన్నారు. తాజాగా 2023 ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు జీతాలు ఇవ్వకపోవడంతో వారు కుటుంబాలు పోషించుకోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. అప్పులు తెచ్చుకుని జీవిస్తున్నారు. తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని తమకు వెంటనే జీతాలు ఇవ్వాలని వారు కోరుతున్నారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల

గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాన్ని గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని మెడికల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ శ్రీనివాస్ తెలియజేశారు. మంగళవారం జిల్లాలో కర్లపాలెం మండలం, పాత నందాయపాలెం పిట్లలవానిపాలెం మండలం ఖాజీపాలెం సచివాలయాల్లో జరుగు జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్య సమస్యలు, ప్రజలకు అందిస్తున్న పలు సేవలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అదేవిధంగా జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడతలో వైద్యం అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం ద్వారా కంటి శుక్లాలకు శస్త్ర చికిత్స అవసరమైన వారికి చికిత్స చేయించి ఉచితంగా కళ్లద్దాల పంపిణీ తీరు పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీ, కంటి వెలుగు ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులతో మాట్లాడారు. ప్రపంచ స్థాయి నాణ్యత ప్రమాణాలతో కూడిన మందులను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మందులను తప్పనిసరిగా వాడాలని ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషాతో కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష రెండు కార్యక్రమాన్ని సమీక్షించారు. పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ విజయమ్మ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి టి వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు అధికారులు పాల్గొన్నారు.



దీక్షల్లో పాల్గొన్న న్యాయవాదులు

న్యాయవాదుల దీక్షలకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి-రేపల్లె

ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టాన్ని రద్దుచేయాలని రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు సిపిఎం మద్దతు తెలియజేసింది. ఏపీ టైటిలింగ్ యాక్ట్ 27/22 చట్టం వల్ల ప్రజల ఆస్తులకు, వారసత్వం హక్కుకు రక్షణ ఉండదని, రాష్ట్ర ప్రభుత్వ కుట్రపూరిత నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ డిమాండ్ చేశారు. మద్దతు తెలిపిన వారిలో సిపిఎం నాయకులు వై కిషోర్, కే రమేష్, కె ఆశీర్వాదం, బి అగస్టీన్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని పాతమాగులూరు ముస్లిం కాలనీలో గత సోమవారం గుండెపోటుతో మృతి చెందిన షేక్ మస్తాన్‌వలి కుటుంబానికి మంగళవారం వైఎస్సార్ బీమా నమోదు కింద లక్ష రూపాయలు మంజూరయ్యాయి. ముందుగా మట్టి ఖర్చులు కింద పదివేల రూపాయలను మస్తాన్‌వలి కుటుంబానికి గ్రామ సర్పంచి జిరా విజయబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కాసిం సైదులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భిక్షాటనతో మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-చీరాల

మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారానికి 8వ రోజు చేరుకున్న నేపథ్యంలో 8వ రోజు సమ్మెలో భాగంగా చీరాలలో మున్సిపల్ కార్మికులు మంగళవారం భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. మంగళవారం సమ్మెకు ఏఐటీయూసీకి సంబంధించిన కార్మికులు మద్దతు తెలియజేసి బుధవారం నుంచి వారు కూడా సమ్మెలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షులు ఎన్ బాబురావు, మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చీరాల పట్టణ అధ్యక్షులు నూతలపాటి రాజు, కార్యదర్శి ఎండ్లూరు సింగయ్య, కోశాధికారి మానికల శంకర్, బడుగు కుమారి, గూడూరు కోటేశ్వరమ్మ, వై సంధ్యా, బి విజయమ్మ, శిరీషా, తిరుపతమ్మ, యశోద, సుబ్బమ్మ, ఆంజనేయులు, రేణుమాల నాగరాజు, గూడూరు శిరీష, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ నాయకులు మాల్యాద్రి, మేరమ్మ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజలకు చేరువ కావాలి: ఆనందబాబు

ప్రజాశక్తి- భట్టిప్రోలు (అమృతలూరు)

ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పార్టీ కార్యాలయాల ద్వారా ప్రజలకు చేరువ కావాలని మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. అమృతలూరి మండలం బోడపాడులో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. గ్రామంలోని సుమారు 10 వైఎస్ఆర్‌సిపి కుటుంబాలు టిడిపిలో చేరాయి. వారికి ఆనందబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీనియర్ టిడిపి నాయకులు ఎడ్లపాటి ఉమామహేశ్వరరావు వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

ఎంపిడిఓ రామాంజనేయులు

ప్రజాశక్తి-పంగులూరు

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా, గ్రామీణ ప్రజలు మెరుగైన వైద్యం పొందే అవకాశం ఉందని ఎంపిడిఓ రామాంజనేయులు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మంగళవారం రేణింగవరం గ్రామంలో రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. పేద ప్రజలంతా ఈ పథకం ద్వారా మంచి ఆరోగ్యాన్ని, మంచి జీవితాన్ని పొందాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మండలంలో జరిగే షెడ్యూల్ని ప్రకటించారు. ఈ నెల 9వ తేదీన ఎంపీపీ స్కూల్ చందలూరులో, 23వ తేదీన రామకూరు ప్రాథమికోన్నత పాఠశాలలో, 30వ తేదీన తూర్పు కొప్పెరపాడు హెల్త్ క్లినిక్‌లో, ఫిబ్రవరి 6వ తేదీన బయట మంజులూరులోని ప్రాథమికోన్నత పాఠశాలలో, ఫిబ్రవరి 13వ తేదీన పంగులూరు-2 లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, ఫిబ్రవరి 20వ తేదీన కొండ మంజులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఫిబ్రవరి 27వ తేదీన అలవలపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మార్చి 5వ తేదీన ముప్పవరం లోని హెల్త్ క్లినిక్‌లో, మార్చి నెల 12వ తేదీన కశ్యాపవారిపాలెంలోని సచివాలయం దగ్గర, మార్చి 19వ తేదీన బూదవాడలోని సచివాలయం దగ్గర, మార్చి 26వ తేదీన కొండమూరులోని హెల్త్ క్లినిక్ దగ్గర, ఏప్రిల్ రెండో తేదీన కోటపాడులోని సచివాలయం దగ్గర ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని రామాంజనేయులు కోరారు. ఈ కార్యక్రమంలో పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శివ చెన్నయ్య, ఈఓఆర్‌డి రాంబాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రేపల్లె

జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ జన్మదిన వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు మహేష్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పంతాని మురళధరరావు మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు ప్రజాసమస్యలపై జనసేన, టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో రాష్ట్ర భవిష్యత్తు కోసం సమిష్టిగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వైసిపి ఇన్‌ఛార్జికి డిఎస్‌పి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-అద్దంకి

సింగరకొండ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పానెం హనిమిరెడ్డిని మంగళవారం చీరాల డిఎస్పి ఎస్ ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట అద్దంకి పట్టణ సిఐ రమేష్‌బాబు, అద్దంకి పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

సీసీ కెమెరాల బహూకరణ

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం పోలిమేర వీరాంజనేయ స్వామి వారి సన్నిధిలోని వీర ప్రతాప ఆంజనేయ అన్నదాన సత్రానికి నాగండ్ల గ్రామానికి చెందిన సోమేపల్లి రామమోహనరావు సిసి కెమెరాలు బహూకరించారు. సోమేపల్లి రామ్మోహన్‌రావు సతీమణి లక్ష్మీకాంతం జయంతిని పురస్కరించుకొని వీరప్రతాప ఆంజనేయ స్వామి అన్నదాన సత్రం వద్ద రూ.30 వేల విలువ కలిగిన సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కరి కమలేశ్వరరావు, కార్యదర్శి జెట్టి వెంకటేశ్వర్లు (స్వామి), కోశాధికారి చుండి సాంబశివరావు, సభ్యులు వత్సవాయి రాఘవరాజు, గోరంట్ల నాగేశ్వరరావు, పులఖండం బద్రిరెడ్డి, అన్నదాన సత్రం నిర్వాహకులు పులఖండం బద్రిరెడ్డి, పాలపర్తి బ్రహ్మారెడ్డి, సింహాద్రి వెంకటేశ్వరరెడ్డి, బాచిన నాగేశ్వరరావు, పులఖండం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-పంగులూరు

రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో ఇటీవల కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారికి మంగళవారం ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఇటీవల రోటరీ క్లబ్ పంగులూరు ఆధ్వర్యంలో పంగు లూరు మండలానికి చెందిన సుమారు 60 మందికి కంటి శుక్లాల ఆపరేషన్ కోసం గుంటూరు శంకర్ కంటి వైద్యశాలకు తీసుకెళ్లి ఆపరేషన్ చేయించారు. వారికి మంగళవారం స్థానిక రోటరీ క్లబ్ భవనం వద్ద ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ వై ఎల్లారెడ్డి కంటి పరీక్షలు చేసి కళ్లద్దాలు, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు అధ్యక్ష కార్యదర్శులు హనుమంతరావు, షేక్ కాలేషావలి, సిపిఎం నాయకులు నాగబోయిన రంగారావు, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ చిలుకూరి వీరరాఘవయ్య, కోశాధికారి గుర్రం ఆంజనేయులు, రోటరీ సభ్యులు జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), పోలిశెట్టి సీతారామయ్య, రాయిని వెంకట సుబ్బారావు, బాచిన రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కంటి వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-చీరాల

కారంచేడు ఎల్వీ ప్రసాద్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పరిసర ప్రాంతాలలోని ప్రజలు విరివిగా పాల్గొన్నారు. కంటి సమస్యలతో వచ్చిన వారికి ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ సిబ్బంది పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేసి అవసరమైన వారికి త్వరలో కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు. మరికొందరికి ఉచిత వైద్య శిబిరాల ద్వారా కంటి ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు.

5లోగా అంగన్‌వాడీలు విధుల్లో చేరాలి

లేకుంటే శాఖాపరమైన చర్యలు: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహార పంపిణీలో అంతరాయం కలుగుతున్న నేపథ్యంలో చిన్నారులు, బాలింతలు, గర్భిణీల ఆరోగ్య పరిరక్షణ దష్ట్యా అంగన్‌వాడీలు ఈ నెల ఐదో తేదీ లోపు విధులకు హాజరు కావాలని బాపట్ల కలెక్టర్ పి.రంజిత్‌భాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గర్భవతులూ, పిల్లల ఆరోగ్యం, పోషణ ప్రయోజనాలను దష్టిలో ఉంచుకుని సమ్మెను విరమించాలన్నారు. ఈ నెల 5లోగా విధులకు హాజరు కావాలని కోరారు. సమ్మె విరమించకపోతే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

టిడిపిని ప్రజలు నమ్మరు: మేయర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్


మాట్లాడుతున్న మేయర్ సుజాత

తెలుగుదేశం పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. స్థానిక 44వ డివిజన్ మారుతినగర్ సచివాలయం వద్ద మంగళవారం 'జగనే ఎందుకు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆడివిజన్ కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మేయర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు టిడ్కో ఇళ్ల వద్దకు వెళ్లి హడావుడి చేస్తున్నారని, వారి ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలు ప్రశ్నించాలని కోరారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ బొమ్మినేని మురళి, స్థానిక వైసిపి నాయకులు వల్లపు చెంచురెడ్డి, ఎం.అంకయ్య, బెల్లంకొండ అశోక్, తదితరులు పాల్గొన్నారు. వైసిపి పాలనలో ఆ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బోర్డులను మేయర్ ఆవిష్కరించారు. డివిజన్‌లో కొత్త ఫించన్లు అందజేశారు.

సెక్రటరీ, ఇఒఆర్‌డిలపై చర్యలు తీసుకోండి

కలెక్టర్‌కి కెవిపిఎస్ నేతల ఫిర్యాదు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కుమ్మరులను ఇబ్బందులకు గురి చేస్తున్న కె.బిట్రగుంట పంచాయతీ కార్యదర్శి, ఈఒఆర్‌డిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్‌ను కెవిపిఎస్ జిల్లా నేతలు కోరారు. స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో మంగళవారం కలెక్టర్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురామ్, జిల్లా నాయకులు వి.మోజెస్ పాల్గొన్నారు.


కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న కెవిపిఎస్ నేతలు

చివరి భూములకు నీరివ్వాలి

ఈఈకి రైతుసంఘం వినతి

ప్రజాశక్తి-తెనాలి

కొమ్మమూరు కెనాల్ పరిధిలో చివరి భూములకు నీరందించాలని ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి, ప్రకాశం జిల్లా రైతు సంఘం కార్యదర్శి తూబాటి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంగళవారం గుంటూరు జిల్లా తెనాలిలోని కృష్ణా డెల్టా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.మల్లిఖార్జునను కలిసి విన్నవించారు. కొమ్మమూరు కెనాల్ పరిధిలో సంతరావూరు, పెదగంజాం లాకుల కింద 20 వేల ఎకరాల్లో పంటలు చిగురు పొట్ట, పొట్ట దశలో ఉన్నాయని, వాటికి సాగునీరు అవసరమని అన్నారు. చివరి భూములకు కనీసం రెండు విడతలు నీరందించాలని కోరారు. నీరందించకుంటే ఇప్పటికే నష్టాల్లో ఉన్న రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని వివరించారు. ఈఈ మాట్లాడుతూ కృష్ణా బ్యారేజ్ నుంచి నీటి విడుదల ప్రభుత్వ నిర్ణయమని, రైతుల విన్నపాలను ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. కార్యక్రమంలో రైతు నాయకులు పాల్గొన్నారు.


ఈఈతో మాట్లాడుతున్న రైతుసంఘం నేతలు

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-మార్కాపురం


మండల పరిధిలోని ఇడుపూరు ఇలాఖాలో భూ కబ్జాదారులకు కొందరు రెవెన్యూ అధికారులు గొడుగు పడుతున్నారని దళిత హక్కుల పరిరక్షణ సమితి నాయకులు జనమాల నాగయ్య, మాలపోలు శాంతకుమారి ఆరోపించారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ రాహుల్ మీనాకు మంగళవారం వినతిపత్రం అందజేశారు.


సబ్ కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న బాధితులు

మత్స్యకారుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం..

కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల

ప్రజాశక్తి-చీరాల, నిజాంపట్నం, బాపట్ల జిల్లా



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల

మత్స్యకార సమస్యలన్నీ పరిష్కరించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తం రూపాల అన్నారు. సాగర్ పరిక్రమ కార్యక్రమంలో భాగంగా బాపట్ల జిల్లాలోని చీరాల మండలం వాడరేవు, నిజాంపట్నం మండలం నిజాంపట్నం ఫిషింగ్‌హార్బర్ ప్రాంతాలలో కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాల మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు. 2030వ సంవత్సరం నాటికి విదేశాలకు రూ.లక్ష కోట్ల విలువైన మత్స్య సంపద ఎగుమతికి ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా పనిచేస్తుందన్నారు. ఇప్పటికే తొమ్మిది రాష్ట్రాలలో పర్యటించి మత్స్యకారుల సమస్యలు సావధానంగా విని వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అజాదీక అమత్ మహోత్సవ్ లో భాగంగా సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 146.15 లక్షల మందికి లబ్ధి చేకూరుతుందన్నారు. 10 తీర ప్రాంత రాష్ట్రాలలోని 88 ప్రాంతాలలో అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. గుజరాత్ లోని మాండ్వి నుంచి మొదలైందన్నారు. చెన్నై పోర్ట్ నుంచి ప్రారంభమైన పదో దశ సాగర్ పరిక్రమ కార్యక్రమం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్, కొత్తపట్నం, చీరాల వాడరేవు, నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్, గిలకలదిండి గ్రామం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్, ఆక్వా ప్రాసెసింగ్ ప్లాంట్స్, ఆపరేషన్-20 ద్వారా రూ 20 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం అభివద్ధి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్, సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, జాతీయ మత్స్య పరిశ్రమ అభివద్ధి సంస్థ సీఈవో డాక్టర్ కె ఎల్ మూర్తి, బుడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి పి సురేష్, సహాయ సంచాలకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

'పొన్నూరు'కి పూర్ణకుంభ పురస్కారం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


పొన్నూరు శ్రీనివాసులు

రాజమహేంద్రవరంలోని గైట్ కళాశాల ప్రాంగణంలో 5,6,7 తేదీలలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలు-2024 లో ఈ నెల ఐదున ఆదికవి నన్నయ వేదికపై ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, స్వర్ణ కంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులుకి పూర్ణకుంభ పురస్కారం ప్రదానం చేస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్ నుంచి ఆహ్వానం అందింది. అదే రోజు ఆదికవి నన్నయ వేదికపై నిర్వహించే వాగ్గేయకార సాహితీ సదస్సులో ప్రముఖ తెలుగు వాగ్గేయకారుడు రామదాసు సాహిత్యం పై ప్రసంగిస్తున్నట్లు పొన్నూరు తెలిపారు. గత 60 సంవత్సరాలుగా ప్రకాశంజిల్లా రచయితల సంఘం తెలుగు సాహిత్యానికి చేస్తున్న కషికి గుర్తింపుగా తనకు పూర్ణకుంభ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలిపారు.



ఉరి తాళ్లతో నిరసన తెలుపుతున్న సమగ్ర ఉద్యోగులు

ఉరితాళ్లతో సమగ్ర ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉరి తాళ్ళు వేసుకొని నిరసన తెలియజేశారు. సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒంగోలు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె 14వ రోజుకి చేరుకుంది. కార్యక్రమానికి జెఎసి ఉపాధ్యక్షులు డి.నాగేంద్రుడు అధ్యక్షత వహించారు. సమ్మెకు మద్దతుగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె ఎఫ్ బాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడారు. అనంతరం జిల్లా విద్యా శాఖాధికారి విఎస్ సుబ్బారావు సమగ్ర శిక్ష ఉద్యోగులతో చర్చించారు. సమ్మెలో సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శియు.కళ్యాణి, సభ్యులు నరసింహం, మధు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



బాపట్లలో నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

బాపట్ల: సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె బాపట్లలో 14వ రోజుకు చేరింది. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో సర్వ శిక్ష ఉద్యోగులు సమ్మెలో భాగంగా ఉరితాళ్లతో నిరసన తెలిపారు.

'సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జే.నివాస్

ప్రజాశక్తి-మద్దిపాడు


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జే.నివాస్ తెలిపారు. మండల పరిధిలోని మల్లవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో దశ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జే.నివాస్ మాట్లాడుతూ వైద్య శిబిరానికి హాజరైన ప్రతి రోగీ వివరాలు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన అన్ని మందులను క్యాంపులో ఉపయోగించాలని చెప్పారు. జె-1 వేరియంట్ గురించి ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కలెక్టర్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను తప్పక వినియోగించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ డాక్టర్ పి సరళమ్మ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ రాజలక్ష్మి, డిసిహెచ్ఎస్ డాక్టర్ మూర్తి, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ మాధవి లత, ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి, సర్పంచ్ నారా వెంకటసుబ్బారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు అప్పారావు, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ హేమంత్, గ్రామ సచివాలయ నోడల్ అధికారి టి ఉషారాణి, ఎండిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.